నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ఖమ్మం

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023 | KHAMMAM



ఖమ్మం : సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతా మధు, నాయకులు



# నేడు జననేత రాక

- ఖమ్మం, కొత్తగూడెంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు
- కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ..
- ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో బహిరంగ సభలు
- సభలకు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న జనం, బీఆర్ఎస్ శ్రేణులు
- సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి అజయ్, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రానున్నారు. ఇప్పటికే పాలేరు, సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాల్లో నిర్వహించిన సభలకు హాజరైన సీఎం కేసీఆర్ మూడోసారి ఖమ్మం, కొత్తగూడెంలో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చేరుకుని ప్రకాశం స్టేడియంలో అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ మాట్లాడనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలో శాసనసభ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రసంగించనున్నారు. రెండు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా.. భారీగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు. శనివారం ఖమ్మంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు పరిశీలించారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తదితరులు పరిశీలించారు.

- ఖమ్మం, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

8వ పేజీలో

# అభివృద్ధి చేసిందెవరో ప్రజలకు తెలుసు

- అరాచకం సృష్టించిందెవరో వారికి ఇంకా బాగా తెలుసు
- చెప్పుకునేందుకు ఏమీలేకనే 'తుమ్మల' చిల్లర ఆరోపణలు
- ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లోనూ బీఆర్ఎస్‌దే విజయం
- 'నమస్తే తెలంగాణ'తో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8

# ఖమ్మం మెట్టు అభివృద్ధి అదిరేట్టు

- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రగతి, సంక్షేమంలో దూసుకెళ్తున్న జిల్లా
- గ్రామాలు, పట్టణాభివృద్ధికి భారీగా నిధులు
- 'భక్త రామదాసు'తో 60 వేల ఎకరాలు సస్యశ్యామలం
- శరవేగంగా సీతారామ ఎత్తిపోతల పనులు
- ఐటీ హబ్‌తో వందలాది మంది యువతకు ఉపాధి
- హైదరాబాద్‌కు దీటుగా ఖమ్మం నగరాభివృద్ధి

ఖమ్మం నగరం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోంది. హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో అన్ని రంగాల్లో ముందంజలో నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి భారీగా నిధులు విడుదల చేయడంతో అధికారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ప్రగతి బాట పట్టిస్తున్నారు. నగరంలోని ఐటీ హబ్‌తో వందలాది మంది యువతకు ఉపాధి లభిస్తోంది. అలాగే ఖమ్మం మున్నేరు నదిపై తీగల వంతెన, నదికి రెండు వైపులా ఆర్సీసీ వాల్స్ నిర్మాణానికి మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్ ఇటీవల శంకుస్థాపన చేశారు.

– ఖమ్మం, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీలో..



టేకులపల్లిలో లబ్ధిదారులకు అప్పగించిన డబుల్‌బెడ్రూం ఇళ్లు

# మతిభ్రమించే నాపై తుమ్మల వ్యాఖ్యలు

- ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలోని చిన్న స్టేజీ తొలగింపుపై రాద్ధాంతం
- సీఎం సభ పూర్తయిన తర్వాత దగ్గరుండి తిరిగి నిర్మిస్తాం..
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8వ పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, చిత్రంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు

# మరో విడత సీఎం కేసీఆర్ పర్యటన

- 13న అశ్వారావుపేట, పినపాక, భద్రాచలంలో..
- 21న మధిర, వైరాలో సభలు

6

# రెండోరోజు 14 నామినేషన్లు

- ఇద్దరు అభ్యర్థులు రెండో సెట్ అందజేత
- మొత్తం 24కు చేరిన నామినేషన్ల సంఖ్య
- సుముహూర్తం కోసం ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎదురుచూపు

8వ పేజీలో